

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, జేసీ భావన వశిష్ట

## నేటి మధ్యాహ్నం నుంచి ప్రభావం

బాపట్ల, రేపల్లె, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. రేపల్లెలోని పునరావస కేంద్రాలను ఆదివారం కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసి మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం మధ్యాహ్నం నుంచి తుఫాన్ ప్రభావం ఉండ వచ్చని, రాత్రికి ఈదురుగాలులతో కూడిన వర్షం పడే పరిస్థితి ఉందన్నారు. తుఫాన్‌ను ఎదు ర్కొనేందుకు కావాల్సిన సామగ్రిని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ప్రజలు తక్షణమే కంట్రోల్‌రూమ్‌కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ప్రజలు కావాల్సిన నిత్యావసర వస్తువులను కొంతమేర ముందస్తుగా తీసుకుని ఉంచుకోవాలని సూచించారు.

### అధికారులు సిద్ధంగా ఉండాలి : ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రెడ్డి

తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులంతా సిద్ధంగా ఉండాలని జిల్లా ప్రత్యేకాధికారి ఎం. వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. తుఫాన్ జాగ్రత్తలపై ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ బి.ఉమామహేశ్వర్, జేసీ భావన వశిష్ఠలతో కలిసి సమీక్షించారు. తుఫాన్ ఏ సమయంలో ఎలా మారుతుందో తెలియదని, దానికి తగ్గట్టుగా అధికారులందరు సిద్ధంగా ఉండాలన్నారు. గర్భిణులు, బాలింతలు, వృద్ధులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అంటువ్యాధులు వ్యాపించకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.

# మొంథా.. అలర్ట్

తుఫాన్‌పై హెచ్చరికలు జారీ

- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- ఎక్కడికక్కడ ఏర్పాట్లతో సర్వం సన్నద్ధం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు
- పంటలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు
- భారీ వర్షాలపై హెచ్చరికలతో ఆందోళనలో రైతులు



రేపల్లె : 3వవార్డు మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో తహసీల్దార్‌కు సూచనలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

● రెడ్ అలెర్టు.. కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం

బాపట్ల, రేపల్లె, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ముంచుకొస్తున్న మొంథా తుఫాన్‌పై అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుఫాన్ పరిణామాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికారులు సర్వం సిద్ధమయ్యారు. ఎక్కడికక్కడ ఏర్పాట్లు కూడా పూర్తి చేశారు. సోమవారం నుంచి మూడు రోజులు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మండల, గ్రామ స్థాయిల్లో కూడా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎటువంటి పరిస్థితి నెలకొన్నా ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా చూడాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని, నదీ తీర ప్రాంత, లంక గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడంపై కూడా అధికారులు దృష్టి పెట్టారు. మొంథా తీవ్రత ఏ స్థాయిలో ఉన్నప్పటికీ సమర్థంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయా విభాగాల అధికారులు చెబుతున్నారు. జలవనరులు, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మున్సిపల్, వ్యవసాయ, రవాణా, విద్యుత్, మత్స్య శాఖలను అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. సోమ, మంగళ, బుధవారాల్లో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లోనే ఇళ్ల నుంచి బయటకు రావాలని అధికారులు సూచించారు. మొత్తం మీద తుఫాన్ సంబంధించి ముందస్తు చర్యల్లో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. వాయుగుండం ప్రభావంతో జిల్లాలో సోమవారం ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేప థ్యంలో జిల్లాకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. మొంథా తుఫాను తరుముకు వస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే చేపట్టాల్సి ముందస్తు చర్యలకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రైతులు పంటలను కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తు న్నారు. ప్రధానంగా పర్చూరు నియోజకవర్గంలో పొలాల్లోనూ, ఇళ్ల వద్ద నిల్వ ఉంచిన పొగాకు బేళ్ల పరిస్థితిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరిపైరును వర్షం బారి నుంచి తక్కువ నష్టంతో కాపాడుకోవడానికి అన్నదాతలు చెమటోడుస్తున్నారు.

### మండలాల వారీగా ప్రత్యేక అధికారులు

ముంచుకొస్తున్న తుఫాన్ ముప్పును సమర్థంగా ఎదుర్కోవడానికి మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారు. వారు నిర్వహించాల్సిన విధులపై కలెక్టర్ వినోద్ కుమార్ మార్గని ర్దేశనం చేశా రు. తుఫాన్‌ను దృష్టిలో పెట్టుకుని జిల్లాకు ప్రత్యే క అధికారిగా వేణుగోపాల్‌రెడ్డిని ప్రభుత్వం నియ మించింది. జోనల్ ఇన్‌చార్జిగా ఐఏఎస్ అధికారి ఆర్పీ సిసోడియా వ్యవహరించనున్నారు. వీరు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు నివేదికలను ప్రభుత్వానికి అందించనున్నారు. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దనే ఆదేశాలతో పాటు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని ఇప్పటికే తీర ప్రాంత గ్రామాల వద్ద మొహరించింది.



#### హార్బర్‌లో కొనసాగుతున్న హెచ్చరిక

నిజాంపట్నం హార్బర్‌లో ఆదివారం కూడా ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్ళరాదని పోర్టు అధికారులు సూచించారు. సముద్రం అంచున నివశించే మత్స్యకారులు పునరావసకేంద్రాలు, తుఫాన్‌షెల్టర్లలోకి వెళ్లాలని సూచించారు. జెట్టీల్లోని బోట్లు, పడవలు కొట్టుకుని వెళ్లకుండా భద్రత చేసుకోవాలని సూచించారు.

#### మూడు రోజులు విద్యాసంస్థలకు సెలవు

అతి భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవులు ప్రకటించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు, కళాశాలలకు మూడు రోజులు సెలవు ఇవ్వాలన్నారు. తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

#### ఉద్యోగులకు సెలవులు రద్దు...

జిల్లా స్థాయి అధికారులు మొదలు, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది అందరికీ సోమవారం నుంచి మూడు రోజులు సెలవులు రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. వారికి కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యం లేకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్‌రూం ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. డివిజన్ల వారీగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేసి ఆర్డీవోలకు పర్యవేక్షన బాధ్యతలను అప్పగించారు. సోమవారం జరగాల్సిన పీజీఆర్ఎస్ రద్దు చేశారు.

#### సముద్రస్నానాలకు రావద్దు..

కార్తీకమాసం పవిత్రస్నానాలకు మూడు రోజుల పాటు సముద్రతీర ప్రాంతాలకు భక్తులెవరూ రావద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బీచ్‌ల వద్ద నిషేధాజ్ఞలు కొనసాగుతాయన్నారు. పర్యాటకులు తీర ప్రాంత ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. భక్తులతో పాటు పర్యాటకులు కూడా సహకరించాలని ఎస్పీ ఉమామహేశ్వర్ కోరారు.



పెదకాకాని శివాలయంలో నెలకొన్న భక్తుల రద్దీ

# కార్తీక సందడి

- ఆలయాల్లో భక్తుల దీపారాధనలు
- అమరారామం వద్ద కృష్ణానదిలో పుణ్యస్నానాలు

అమరావతి, పెదకాకాని, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం తొలి ఆదివారం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కార్తీక దీపాలను వెలిగించి స్వామివార్లను దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులతో ఆలయాల్లో సందడి నెలకొంది. పంచారామ క్షేత్రాలలో ప్రథమ ఆరామంగా పేరుగాంచిన అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరాలయంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామివారి దర్శనానికి ముందు భక్తులు పవిత్ర కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేశారు. అనంతరం నదీతీరం, ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఉచిత దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయంలో తీర్థప్రసాదాలు అందలేదు. ప్రశ్నించిన భక్తులపై అర్చకులు దురుసుగా సమాధానం చెప్పడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానంలో వేకువజాము నుంచే భక్తులు యజ్ఞాలబావి వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ప్రదక్షిణలు చేసి దీపారాధనలు చేశారు. మల్లేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు జరిపించుకున్నారు. ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ నిత్య అన్నప్రసాదాన్ని ప్రారంభించారు.

### నేటి నుంచి మేధాదక్షిణామూర్తి మాలధారణ

నరసరావుపేట రూరల్: మేధా దక్షిణామూర్తి క్షేత్ర పాలకులుగా విరాజిల్లుతున్న కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో ప్రథమ కార్తీక సోమవారం నుంచి మేధా దక్షిణామూర్తి మాలధారణ మండల దీక్ష కార్యక్రమం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహక అధికారి చంద్రశేఖరరావు తెలిపారు. డిసెంబరు 6న త్రికోటేశ్వరస్వామికి ఆరుద్రోత్సవం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండల దీక్ష తీసుకునే భక్తులు సోమ, మంగళవారాల్లో దీక్ష చేపట్టాలని సూచించారు. అర్ధ మండల దీక్ష తీసుకునేవారు నవంబరు 14, 15 దీక్ష చేపట్టాలని తెలిపారు.



అమరావతి : కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న మహిళలు

# ఉపాధి అవకతవకలపై వేటు

- ఐదుగుర్ని సస్పెండ్ చేస్తూ పీడీ ఉత్తర్వులు
- బల్లికురవ మండలంలో పనుల్లో లోపాలు గుర్తింపు
- రూ.3 కోట్ల అక్రమాలు.. రూ.2 కోట్ల రికవరీకి ఆదేశాలు
- గతంలో ఇద్దరిపై చర్యలు.. 12 మందికి నోటీసులు జారీ

బల్లికురవ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి హామీ పనుల్లో పెద్ద ఎత్తున అవకతవకలు గుర్తించగా అందుకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. ఐదుగురు ఉపాధి సిబ్బందిని సస్పెండ్ చేస్తూ డ్వామా పీడీ విజయలక్ష్మి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో గత ఏడాదిలో సుమారు రూ.12 కోట్లతో పనులు జరిగాయి., ఇందుకు సంబంధించి ఆగస్టులో సామాజిక తనిఖీ బృందాలు ఆయా గ్రామాల్లో తనిఖీలు చేపట్టి పనుల నాణ్యతను పరిశీలించాయి. రూ.3 కోట్ల మేర పనుల్లో లోపాలను అధికారులు గుర్తించారు. బోగస్ మస్టర్లు ఉన్నాయని, పనుల కొలతల్లో తేడాలు ఉన్నాయని, కొన్ని దగ్గర్ల పనులు చేయకుండానే చేసినట్లు రికార్డులు సృష్టించారని, ప్రభుత్వ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులు ఉపాధి కూలీలుగా పేర్లు నమోదు చేశారని ప్రజా వేదికలో తేల్చారు. రెండు రోజుల పాటు ప్రజా వేదిక సభ నిర్వహించి పనుల్లో లోపాలను అధికారులు పరిశీలన చేశారు. దీనిపై పీడీ పరిశీలన చేసి పనుల్లో అవకతవకలకు పాల్పడిన ఇద్దరు క్షేత్ర సహాయకులను విధుల నుంచి తొలగించారు. మరో 12 మంది క్షేత్ర సహాయకులకు గత వారం నోటీసులు జారీ చేశారు. ఇంకా పనులు చేయించిన ఉపాధి సిబ్బందిపై రెండోసారి చర్యలకు ఫైల్ పెట్టారు. ఇన్‌చార్జి ఏపీవో జి.రమాదేవి, టీఏలు జి.లచ్చిబాబు, పి.నాగరాజు, శేషయ్య, సీవో రాములను సస్పెం డ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసి మండల పరిషత్ కార్యాలయానికి మెయిల్ చేశారు. వచ్చే నెల 18 లోపు పనులకు సంబంధించి ఆధారాలు ఉంటే సమర్పించాలని సస్పెండ్ అయిన ఉద్యో గులకు జిల్లా అధికారులు అవకాశం ఇచ్చారు. సుమారు రూ.2 కోట్ల మేర రికవరీకి ఆదేశించారు.



సామాజిక తనిఖీ ప్రజావేదికలో రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్‌ఫొటో)

### అంతులేని అక్రమాలపై ఆగ్రహం

ఒక్క మండలంలోనే ఇంతమందిపై వేయడంతో ఉపాధి అక్రమాలు అంతులేకుండా జరిగాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఏడాదిలోనే రూ.కోట్లలో అక్రమాలను గుర్తించడం.. ఏడుగురిపై వేటు వేయడం, 12 మందికి నోటీసులు జారీ చేయడంపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎంతమేర అక్రమాలు జరిగి ఉంటాయోనంటున్నారు. గతంలో ఉపాధి పనుల పరిశీలనలు, సామాజిక తనిఖీలు సక్రమంగా చేపట్టకపోవడంతోనే పెద్దఎత్తున అక్రమాలు వెలుగు చూడలేదంటున్నారు.

# స్వగ్రామానికి చేరిన ధాత్రి శరీర భాగాలు

- బోరున విలపించిన కుటుంబసభ్యులు
- పరామర్శించిన హైకోర్టు జడ్జి జస్టిస్ రామకృష్ణ

ఇంకొల్లు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కర్నూలు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో సజీవ దహనమైన ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామానికి చెందిన గన్నమనేని ధాత్రి శరీర భాగాలు ఆదివారం రాత్రి 9.30 గంటలకు స్వగ్రామానికి చేరాయి. కర్నూలు నుంచి ప్రత్యేక వాహనంలో వాటిని అక్కడి అధికారులు ఇక్కడికి పంపారు. కుటుంబసభ్యులు ధాత్రి శరీరభాగాల ముద్దలను చూసి బోరున విలపించారు. కనీసం చూడడానికి రూపం లేకపోయిందని తల్లి వాణి బోరున విలపించారు. ఈ ఘటనతో పూసపాడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అంత్యక్రియలు సోమవారం నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ధాత్రి తాతయ్య అయిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ఆదివారం పూసపాడుకు చేరుకుని కుటుంబ సభ్యులకు ఓదార్చారు.



ధాత్రి శరీర భాగాలను తీసుకువచ్చిన పేటిక వద్ద విలపిస్తున్న తల్లి వాణి

సాగర్ కుడి కాలువకు నీటి విడుదల నిలుపుదల 7
కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన వాయిదా
జేఆర్ఎఫ్ ప్రవేశ పరీక్షలో వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ఉత్తమ ర్యాంక్‌లు

# 16 నెలల్లో రూ.5.1 కోట్లు మంజూరు

- ముఖ్యమంత్రి సహాయ నిధితో రోగులకు ఆసరా
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఆనందబాబు


భట్టిప్రోలు(కొల్లూరు), అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పదహారు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ.5.1 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో భట్టిప్రోలు, కొల్లూరు మండలాలకు చెందిన 25 మందికి ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 677 మందికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. వివిధ ఆరోగ్య సమస్యలతో పాటు ప్రమాదాలకు గురైన పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందన్నారు. ఇప్పటి వరకు చుండూరు మండలంలో రూ.1,09,52,005, అమృతలూరు మండలంలో రూ.1,03,96,191, వేమూరు మండలంలో రూ.90,11,068, కొల్లూరు మండలంలో రూ.97,10,856, భట్టిప్రోలు మండలంలో రూ.1,17,28,019 ముఖ్యమంత్రి సహాయ నిధి రూపంలో బాధిత కుటుంబాలకు అందించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, టీడీపీ మండల అధ్యక్షుడు వాకా శేషుబాబు, మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరి పుణ్యశ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనరావు, నాయకులు డొక్కు శ్రీనివాసరావు, యడ్ల జయశీలరావు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

# దిక్సూచి

## ఇండియన్ ఆర్మీలో టెక్నికల్ ఎంట్రీ స్కీమ్




ఇండియన్ ఆర్మీలోని 10 ప్లస్ 2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్(టీఈఎస్) కోర్సులో ప్రవేశాల కోసం అవివాహితులైన పురుష అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను కోరుతున్నారు. ఇందులో ఎంపికైన వారికి బీటెక్ డిగ్రీతోపాటు, సైన్యంలో లెఫ్టినెంట్ ఉద్యోగంలో చేరవచ్చు.

**కోర్సు:**

**టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ 55 కోర్సు(టీఈఎస్) - 2025 జూలై 2026**

**అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ పూర్తి చేసి ఉండాలి. అయితే ఇంటర్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్ తప్పనిసరిగా చదివి ఉండాలి. దీనితోపాటు జేఈఈ మెయిన్ 2025 స్కోరు సాధించాలి.

**వయస్సు:** 2025 జూలై 1 నాటికి పదహారున్నర సంవత్సరాల నుంచి పంతొమ్మిదిన్నర సంవత్సరాల మధ్యలో ఉండాలి.

**వేతనం:** మిలిటరీ సర్వీస్ పే కింద చదువుకునే కాలంలో స్టైపెండ్ నెలకు 15,500/- రూపాయలు లభిస్తుంది. తర్వాత 56,000/- వేతనంతో పాటు డీఏ, హెచ్‌ఆర్‌ఏ ఇతర ప్రోత్సాహకాలు అందుతాయి.

**ఎంపిక విధానం:** జేఈఈ(మెయిన్) స్కోరు, స్టేజ్-1, స్టేజ్-2 పరీక్షలు, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ఆధారంగా ఎంపిక ఉంటుంది.

**కోర్సు శిక్షణ:** కోర్సు కాల వ్యవధి నాలుగు సంవత్సరాలు. ఇందులో బేసిక్ మిలిటరీ ట్రైనింగ్, బీటెక్ టెక్నికల్ శిక్షణ ఇస్తారు. మొదటి మూడేళ్లు పుణె, సికింద్రాబాద్, మావ్‌లోని ఆర్మీ కేంద్రాల్లో ఈ శిక్షణ ఉంటుంది. తరవాత డెహ్రాడూన్‌లోని 'ఇండియన్ మిలిటరీ అకాడమీ'లో శిక్షణ కొనసాగుతుంది. ఆపై డిగ్రీతోపాటు, లెఫ్టినెంట్ హోదాలో సైన్యంలో విధుల్లోకి తీసుకుంటారు.




**చివరి తేదీ:** 2025 నవంబర్ 13

**వెబ్‌సైట్:** joinindianarmy.nic.in

## డిజైన్ కోర్సుల్లో ప్రవేశానికి యూసీడ్ - 2026

డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన 'అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫర్ డిజైన్'(యూసీడ్)- 2026 నోటిఫికేషన్ వెలువడింది. దీనిని బాంబే ఐఐటీ నిర్వహిస్తోంది. ఈ నోటిఫికేషన్ ద్వారా ఐఐటీలు సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ డిజైన్ ఇన్‌స్టిట్యూట్‌లలోని బీడిజైన్ కోర్సుల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తారు. ఇంటర్ పూర్తి చేసిన వారు యూసీడ్ ఎంట్రెన్స్ రాయడానికి అర్హులు. 'యూసీడ్ స్కోరు వాలిడిటీ ఏడాది. వరుసగా రెండు సంవత్సరాలు మాత్రమే అభ్యర్థులు ఈ ఎంట్రెన్స్ రాయవచ్చు.

**వయస్సు:** దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 2001 అక్టోబర్ 10 తరువాత జన్మించి ఉండాలి. దివ్యాంగులు, ఇతర రిజర్వేషన్ల అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయస్సులో సడలింపు ఉంటుంది.

**దరఖాస్తుకు చివరి తేదీ:** 2025 అక్టోబర్ 31

**పరీక్ష తేదీ:** 2026 జనవరి 18 **ఫలితాలు:** 2026 మార్చి 6

**పరీక్ష సెంటర్లు:** తెలుగు రాష్ట్రాల్లో యూసీడ్ పరీక్ష సెంటర్లు హైదరాబాద్, విశాఖపట్నంలో ఉన్నాయి.

**వెబ్‌సైట్:** www.uceed.iitb.ac.in/2026/

## పారా మెడికల్‌లో పీజీ, పీజీ డిప్లొమా

ఆంధ్రా యూనివర్సిటీ, బొల్లినేని మెడ్‌స్కిల్స్ కలిసి పీజీ, పీజీ డిప్లొమా(సెల్ఫ్ సపోర్టెడ్) కోర్సుల్లో అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

**మాస్టర్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్:** రెండు సంవత్సరాల కోర్సు ఇది. గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 40 సీట్లు ఉన్నాయి. కోర్సు ఫీజు 55000 రూపాయలు.

**పీజీ డిప్లొమా ఇన్ క్రిటికల్ కేర్ టెక్నాలజీ:** కోర్సు కాల వ్యవధి ఒక సంవత్సరం. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ, బీఫార్మా, బీఎస్సీ నర్సింగ్, బీఏఎమ్ఎస్, బీహెచ్ఎమ్ఎస్, బీఎస్సీ చదివిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం సీట్లు 15 ఉన్నాయి. కోర్సు ఫీజు 60000 రూపాయలు.

**పీజీ డిప్లొమా ఇన్ ఎమర్జెన్సీ మెడిసిన్ టెక్నాలజీ:** కోర్సు కాల వ్యవధి ఒక సంవత్సరం. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ, బీఫార్మా, బీఎస్సీ నర్సింగ్, బీఏఎమ్ఎస్, బీహెచ్ఎమ్ఎస్, బీఎస్సీ చదివిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం సీట్లు 15 ఉన్నాయి. కోర్సు ఫీజు 60000 రూపాయలు.

**పీజీ డిప్లొమా ఇన్ గ్యాస్ట్రోఎంట్రాలజీ టెక్నాలజీ:** కోర్సు కాల వ్యవధి ఒక సంవత్సరం. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్సీ, బీఫార్మా, బీఎస్సీ నర్సింగ్, బీఏఎమ్ఎస్, బీహెచ్ఎమ్ఎస్, బీఎస్సీ చదివిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం సీట్లు 15 ఉన్నాయి. కోర్సు ఫీజు 40000 రూపాయలు.

**వయస్సు:** అభ్యర్థుల వయస్సు 20 నుంచి 35 సంవత్సరాల మధ్యలో ఉండాలి.

**చివరి తేదీ:** 2025 నవంబర్ 7

**ఫోన్:** 7995013421, 7207953919

**వెబ్‌సైట్:** www.audoa.andhrauniversity.edu.in



## డీఆర్‌డీఈలో అప్రెంటిస్‌షిప్

బెంగళూరులోని డీఆర్‌డీఓ ఎలక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో ఏడాది కాలానికి గ్రాడ్యుయేట్ డిప్లొమా, ఐటీఐ అప్రెంటిస్‌షిప్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది.

**ఖాళీల వివరాలు:**

- గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్(ఇంజనీరింగ్)- 23
- గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్(జనరల్) - 27
- డిప్లొమా(ఇంజనీరింగ్) అప్రెంటిస్‌షిప్ - 27
- ఐటీఐ అప్రెంటిస్‌షిప్ - 30

మొత్తం ఖాళీలు 105

**విభాగాలు:** ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, బీకాం, బీబీఏ, బీఎస్సీ, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్, ఆటోమోబైల్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, పెయింటర్, ఫోటోగ్రాఫర్, ఎలక్ట్రీషియన్ తదితరాలు ఉన్నాయి.

**అర్హతలు:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ/డిప్లొమా/గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి.

**వయస్సు:** 18 సంవత్సరాలు పూర్తి కావాలి.

**దరఖాస్తు విధానం:** ఐటీఐ అభ్యర్థులు ఎన్ఏపీఎస్ పోర్టల్‌లో, ఇతరులు ఎన్ఏటీఎస్ పోర్టల్ దరఖాస్తు చేసుకోవాలి.

**ఇంటర్వ్యూ హాజరు కావాల్సిన తేదీ:** 2025 నవంబర్ 4

**చిరునామా:** ఎలక్ట్రానిక్స్ అండ్ రాడార్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, సీవీ రామన్ నగర్, బెంగళూరు.

**వెబ్‌సైట్:** drdo.gov.in/

## SCHOLARSHIP ALERT

### Mahindra Big Boss Nayi Pehchan Scholarship

*Description:* The Mahindra Big Boss Nayi Pehchan Scholarship 2025-26 is designed to empower children of freelance tractor mechanics by offering a scholarship of INR 6,000 annually to support their educational journey.

*Eligibility:*

- Children of freelance tractor mechanics.
- Aged 7 to 21 years, enrolled in school, college, or vocational courses.
- 50% marks (or equivalent) in the previous class/semester.
- Open to students across India.
- SC/ST/OBC reservations available.
- Children of Buddy4Study or Mahindra & Mahindra Ltd. employees are not eligible.

*Prizes & Rewards:* Students will receive a scholarship amount of INR 6000/-.

*Last Date to Apply:* 15-11-2025

*Application mode:* Online applications only

### L'Oréal For Young Women in Science Program

*Description:* L'Oréal India offers the L'Oréal For Young Women in Science Program 2025-26 for young women who have passed Class 12 and wish to pursue higher education in scientific fields.

*Eligibility:* Open to female students only.

- Annual family income should not exceed INR 6,00,000.
- **UG students:** Must have secured at least 85% marks in Class 12 (Science Stream) and be pursuing an undergraduate degree in a science-related field (except final-year students).
- **PG/PhD students:** Must have secured at least 60% marks in their undergraduate course and be pursuing post-graduation (any year) in fields such as Technology, Science, Pharma, Life Sciences, Biotechnology, etc. (except final-year students).
- Students from PAN India are eligible.
- Children of L'Oréal India and Buddy4Study employees are not eligible.

**Prizes & Rewards:**

- **UG students:** Fixed scholarship of INR 62,500
- **PG and PhD students:** Upto scholarship of INR 1,00,000

*Last Date to Apply:* 03-11-2025 *Application mode:* Online only

*Short Url:* www.b4s.in/aj/LIS6

### Muskaan Scholarship Program 2.0

*Description:* An initiative by Valvoline Cummins Private Ltd. (VCPL) to offer financial assistance and mentorship support to children of commercial drivers (LMV/HMV), mechanics and children belonging to the Economically Weaker Sections (EWS) category, ensuring continuity in their education.

*Eligibility:* Students in Classes 9 to 12 from the southern, eastern, and northeastern states of India are eligible to apply for the scholarship. The scholarship is available to children of commercial drivers (LMV/HMV), children of mechanics, and students belonging to the Economically Weaker Sections (EWS) category. To be eligible, applicants must have scored above 60% in their previous class. Additionally, the total family income from all sources should not exceed INR 8 lakh per annum. However, children of employees of Valvoline Cummins Private Ltd. (VCPL) and its implementation partner organisations are not eligible for this scholarship.

*Prizes & Rewards:* Scholarship of up to INR 12,000 and mentorship support

*Last Date:* 05-11-2025 *Application:* Online only

*Short Url:* www.b4s.in/aj/MKSP2

buddy4study.com

# చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

## నా పరువుకు భంగం కలుగుతోంది

● సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులకు చిరంజీవి ఫిర్యాదు



తన రూపాన్ని పోలిన ఏఐ డీప్‌ఫేక్ చిత్రాలను, వీడియోలను సృష్టించి.. వాటికి అసభ్య, అశ్లీల కంటెంట్‌ను జోడించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్న దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని హీరో చిరంజీవి శనివారం సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ధనార్జనే ధ్యేయంగా నా రూపాన్ని మార్ఫింగ్ చేస్తూ, అసభ్యకరమైన కంటెంట్‌ను అప్‌లోడ్ చేస్తున్న పలు అక్రమ వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ చానల్స్‌ను వెంటనే బ్లాక్ చేయాలని కోరారు. తన దృష్టికి వచ్చిన కొన్ని వెబ్ లింక్స్‌ను ఆయన పోలీసులకు అందజేశారు. 'దశాబ్దాల పాటు కష్టపడి నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాను. ఇలాంటి చర్యలతో నా పరువుకు భంగం కలుగుతోంది. కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్న నన్ను కించపరిచేలా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నీచపు పనులకు పాల్పడుతున్నారు. వారిని కఠినంగా శిక్షించండి' అని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి)

హీరో నారా రోహిత్, శిరీషల వివాహం ఈ నెల 30న జరగనుంది. ఆదివారం హల్దీ వేడుకతో పెళ్లి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శిరీషతో దిగిన ఫొటోను నారా రోహిత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.



## పోరాటాలే ప్రత్యేకాకర్షణగా

గోపీచంద్ కథానాయకుడిగా సంకల్ప్ రెడ్డి ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. 'గోపీచంద్ 33' అనేది వర్కింగ్ టైటిల్. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బేనర్‌పై శ్రీనివాసా చిట్టూరి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం కథానాయకుడు గోపీచంద్, ఇతర తారాగణం పాల్గొంటుండగా వెంకట్ మాస్టర్ నేతృత్వంలో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాకే హైలెట్‌గా నిలవనుందని యూనిట్ తెలిపింది. కాగా, మేకర్స్ విడుదల చేసిన స్పెషల్ పోస్టర్, గ్లింప్స్ వీడియోకు అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఆ పోస్టర్‌లో యోధుడిలా కనిపించిన గోపీచంద్ తన పాత్రలోని ఇంటెన్స్‌ని ప్రజెంట్ చేశారు. మునుపెన్నడూ చేయని విభిన్నమైన పాత్రలో గోపీచంద్ కనిపించబోతున్నట్లు ప్రచార చిత్రాలను చూస్తే అర్థమవుతోంది. విభిన్నమైన కథలతో, సాంకేతిక నైపుణ్యంతో ప్రత్యేక గుర్తింపు పొందిన సంకల్ప్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటం వల్ల అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ డీఓపీగా వ్యవహరిస్తుండగా, అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నారు.





## రజనీ - కమల్ మూవీ పక్కా

రజనీకాంత్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రారంభం కాబోతోంది? దర్శకుడు ఎవరు? అనే విషయాలు మాత్రం ఇప్పటి వరకూ వెల్లడి కాలేదు. మొదట్లో ఈ ప్రాజెక్టుకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తారనే వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ప్రదీప్ రంగనాథన్ పేరు విన్పించింది. కానీ తాను డైరెక్ట్ చేయడంలేదని ప్రదీప్ తెలిపారు. దీంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కుతుందా అన్న అనుమానాలు అభిమానుల్లో కలిగాయి. అయితే రజనీకాంత్ కూతురు సౌందర్య మాత్రం కచ్చితంగా ఈ సినిమా తెరకెక్కుతుందని అంటున్నారు. ఇటీవల ఓ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఆమె ఈ సినిమాని రాజ్ కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తారని స్పష్టం చేశారు. రజనీకాంత్, కమల్ హాసన్ ఇద్దరూ కలసి నటిస్తే చూడాలనే ఆశ తనకూ ఉందని చెప్పారు. ప్రస్తుతం ఆ సినిమాకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి, వివరాలను నాన్నగారు త్వరలో స్వయంగా వెల్లడిస్తారు అని సౌందర్య తెలిపారు. ఆ మధ్య సైమా అవార్డుల వేడుకలో కూడా కమల్ హాసన్ ఈ విషయంపై స్పందించారు. 'ప్రేక్షకులు మా కాంబినేషన్‌ని ఇష్టపడితే మంచిదే కదా, వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలసి నటించాలని ఎన్నో ఏళ్లగా ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే మీ ముందుకు కలసి రానున్నాం' అని అన్నారు. కాగా, వీరిద్దరూ కెరీర్ తొలినాళ్లలో 'అపూర్వ రాగంగళ్', 'మూండ్రు ముడిచ్చు', 'అంతులేని కథ' వంటి హిట్ చిత్రాలతోపాటు సుమారు ఇరవైకి పైగా చిత్రాల్లో కలసి నటించారు. 1979లో వచ్చిన 'అల్లావుద్దీనుమ్ అద్భుత విళక్కుమ్' తర్వాత రజనీ, కమల్ కలసి నటించలేదు.



## నెపోలియన్ రిటర్న్స్

కొన్నేళ్ల క్రితం 'నెపోలియన్' చిత్రంలో 'నా నీడ పోయింది సార్...' అంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి అందర్నీ ఆకర్షించిన ఆనంద్ రవి ఈసారి మరో ఉత్కంఠభరితమైన కథతో వస్తున్నారు. ఆయన కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తోన్న కొత్త చిత్రం 'నెపోలియన్ రిటర్న్స్'. ఆచార్య క్రియేషన్స్ పతాకంపై భోగేంద్ర గుప్త నిర్మిస్తున్నారు. దివి కథానాయికగా నటిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన వేడుకలో టైటిల్‌ను ఆవిష్కరించి, గ్లింప్స్ విడుదల చేశారు. భోగేంద్ర గుప్తా మాట్లాడుతూ 'ఆనంద్ ఈ కథ కోసం చాలా కష్టపడ్డారు. ఏడాదిన్నరకు పైగా ప్రీ ప్రొడక్షన్ కోసమే పని చేశారు. మంచి కథతో అందరి ముందుకు రాబోతున్నాం' అని చెప్పారు. ఆనంద్ రవి మాట్లాడుతూ 'నేను పేరెంట్స్, ప్రతినిధి, నెపోలియన్, కొరమీను వంటి విభిన్న కథా చిత్రాలను తీశాను. కానీ సరైన సక్సెస్, గుర్తింపు రాలేదు. 'నెపోలియన్ రిటర్న్స్'తో ఆ రెండూ వస్తాయనే నమ్మకం ఇప్పుడు కలుగుతోంది. సినిమా మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఉంటుంది. తొమ్మిది నెలల పిల్లాడు ఆత్మగా మారే పాయింట్‌తో ఇంతవరకూ ఎక్కడా సినిమా రాలేదు' అని పేర్కొన్నారు. 'ఈ సినిమాలో నా క్యారెక్టర్‌కు మంచి పేరు వస్తుంది' అని చిత్ర కథానాయిక దివి అన్నారు.

## లార్డ్ మార్కో?



మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి కొత్త చిత్రం ఖరారైంది. 'మార్కో', 'కట్టలాన్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ విషయాన్ని నిర్మాత షరీఫ్ మహ్మద్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. మమ్ముట్టి పాత్ర ఎలా ఉండబోతోందో తెలుపుతూ ఓ ప్రత్యేక పోస్టర్‌ని విడుదల చేశారు. మునుపెన్నడూ పోషించని ఓ విభిన్నమైన పాత్రలో మమ్ముట్టి కనిపించనున్నట్లు షరీఫ్ తెలిపారు. దర్శకుడు, ఇతర తారాగణం వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. అయితే ఈ చిత్రం పేరు 'లార్డ్ మార్కో' అయి ఉంటుందని పలు ఊహాగానాలు విన్పిస్తున్నాయి. 'మార్కో' డైరెక్టర్ హనీఫ్ అదేని, క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థతో కలిసి నెల రోజుల క్రితం కేరళ ఫిల్మ్ ఛాంబర్‌లో 'లార్డ్ మార్కో' టైటిల్‌ని రిజిస్ట్రేషన్ చేయించడం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది. కాగా, మమ్ముట్టి నటించి, నిర్మించిన 'కలమ్ కావల్' సినిమా నవంబరు 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదల తర్వాతే మమ్ముట్టి కొత్త ప్రాజెక్టు పట్టాలెక్కే అవకాశాలున్నట్లు సమాచారం.

## లవ్ అండ్ వార్ ఇటలీలో క్లైమాక్స్‌కు



దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ గ్రాండియర్‌గా తెరకెక్కిస్తోన్న బాలీవుడ్ చిత్రం 'లవ్ అండ్ వార్'. రణ్‌బీర్‌కపూర్, విక్కీ కౌశల్, అలియాభట్ ప్రధాన తారాగణం. త్వరలో ఇటలీలో ఈ చిత్రం షెడ్యూల్ జరగాల్సి ఉంది. అయితే ఆ షెడ్యూల్‌ను రద్దు చేసి ముంబైలోనే షూటింగ్ జరిపేందుకు మేకర్స్ సిద్ధమైనట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. భారీ సెట్స్ నిర్మించి అందులో ఇటలీకి సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించనున్నారనేది ఆ వార్తల సారాంశం. అయితే ఆ వార్తల్లో నిజం లేదని మేకర్స్ తెలిపారు. అయితే ఆ షెడ్యూల్ రద్దు కాలేదని మేకర్స్ తెలిపారు. కథానుసారం రియల్ లొకేషన్లలోనే చిత్రీకరించనున్నట్లు తెలిపారు. నవంబర్‌లో పది రోజుల షెడ్యూల్‌ను ముంబైలో ప్లాన్ చేస్తున్నారు. అది పూర్తయ్యాక 20 రోజుల పాటు సాగే గ్రాండ్ క్లైమాక్స్ షెడ్యూల్‌ను డిసెంబర్‌లో ఇటలీలో చేయనున్నారు. అక్కడ 45 రోజుల షెడ్యూల్‌ను ప్లాన్ చేసినా చివరకు 20 రోజులకు కుదించినట్లు మేకర్స్ తెలిపారు. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.





## ఆర్యన్ ప్రణయ గీతం



విష్ణు విశాల్, శ్రద్ధా శ్రీనాథ్ జంటగా ప్రవీణ్ కె తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఆర్యన్'. శుభ్ర, ఆర్యన్ రమేశ్, విష్ణు విశాల్ నిర్మాతలు. 'రాట్ససన్' విజయం తర్వాత విష్ణు విశాల్ మరోసారి 'ఆర్యన్'లో పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నారు.ఈనెల 31న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని సుధాకర్ రెడ్డి(శ్రేష్ఠ మూవీస్) విడుదల చేస్తున్నారు. ఇటీవలె విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. తాజాగా చిత్రబృందం 'పరిచయమే...' అంటూ హీరో, హీరోయిన్ మధ్య సాగే ప్రణయ గీతాన్ని విడుదల చేసింది. స్వామీ రాసిన ఈ గీతానికి జిబ్రాన్ అద్భుతమైన స్వరాలు సమకూర్చారు. వరుస హత్యల నేపథ్యంలో ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ తెలిపారు. కాగా, ఈ చిత్రానికి హరీశ్ కన్నన్ డీఓపీగా వ్యవహరిస్తున్నారు.

## ప్రకృతి ఒడిలో పరుగు

### మూలపాడులో ట్రైమెట్రిక్స్ హ్యాపీ ఫారెస్ట్ రన్


అడవి మధ్యలో సాగుతున్న రన్



రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న యువతీ యువకులు



ప్రకృతి ప్రేమికులతో ఆహ్లాదకర వాతావరణంలో కొండ కోనల సవ్వడులను ఆస్వాదిస్తూ.. పక్షుల కిలకిలరావాలు.. సీతాకోకచిలుకల సోయగాల మధ్య మధురానుభూతిని అనుభవించాలకునే ప్రకృతి ప్రేమికుల హ్యాపీ ఫారెస్ట్ రన్ అద్భుతంగా సాగింది. పర్యాటకులకు ప్రకృతి మధురానుభూతులను పంచేందుకు 'ట్రైమెట్రిక్స్' సంస్థ మూలపాడు వద్ద నిర్వహించిన ఈ ట్రయల్ రన్ ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు కొండ కోనల్లో ఆదివారం జరిగింది. అటవీ శాఖ అధికారుల సహకారంతో రేస్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో 'ట్రైమెట్రిక్స్' హెడ్ కోచ్ బి.రుషిల్ యాత్రను నిర్వహించారు. - (ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ)




ఫారెస్ట్ రన్‌లో చిన్నారులు

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన వాయిదా

గుంటూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను కారణంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అమరావతి పర్యటన వాయిదా పడింది. బుధవారం రాజధాని అమరావతిలో పలు ప్రధాన బ్యాంకుల కేంద్ర కార్యాలయాల శంకుస్థాన కార్యక్రమానికి ఆమె రాజధాని అమరావతికి రానున్నట్లు అధికారులు షెడ్యూల్ ప్రకటించారు. అయితే వచ్చే మూడు రోజులు మొంథా తపాను ప్రభావం కారణంగా ఈ పర్యటనను నిర్మలా సీతారామన్ రద్దు చేసుకున్నారు. మళ్లీ షెడ్యూల్ ప్రకటిస్తామని కేంద్ర మంత్రి కార్యాలయం తెలిపింది.

## సాగర్ కుడి కాలువకు నీటి విడుదల నిలుపుదల

విజయపురిసౌత్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపాను నేపథ్యంలో నాగార్జున సాగర్ కుడి కాలువకు అధికారులు నీటిని నిలుపుదల చేశారు. ముందు జాగ్రత్త చర్యగా నీటిని నిలిపివేసినట్లు కుడి కాలువ గేట్స్ డీఈ శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. తుపాను ముప్పు తగ్గిన అనంతరం మళ్లీ నీటిని విడుదల చేస్తామని చెప్పారు. తుపాను నేపథ్యంలో కుడి కాలువ ఆయకట్టు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### 305 టీఎంసీల నీటి నిల్వ..

సాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం నాటికి 587.50 అడుగులు ఉంది. ఇది 305.80 టీఎంసీలకు సమానం. ఎడమ కాలువ ద్వారా 2,872, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,576, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,200, ఎల్ఎల్‌సీ ద్వారా 300 , మొత్తం ఔట్‌ఫ్లో 37,948 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 37,948 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

### సత్రశాలలో కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

రెంటచింతల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో శనివారం అర్ధరాత్రి 12 గంటల వరకు 1.0723 ఎంయూల విద్యుదుత్పత్తి జరిగినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు తెలిపారు. ప్రాజెక్టు 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 2 గేట్లను 1.50 మీటర్, 1 గేట్‌ను 2 మీటర్ల మేర ఎత్తి 24,116, టెల్ రేస్ చానల్ ద్వారా 8,703.. మొత్తంగా 32,819 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. ఎగువన సాగర్, ఎత్తిపోతల, హాలియా వాగుల నుంచి 3,3657 క్యూసెక్కుల నీరొస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 75.50 మీటర్ల మేర నీరుండగా ఇది 7.080 టీఎంసీలకు సమానం.

### డెల్టా కాల్వలకు నీటి విడుదల నిలిపివేత

తాడేపల్లి టౌన్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతోపాటు మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 52 వేల 60 క్యూసెక్కుల వరద నీరు ఇన్‌ఫ్లోగా నమోదు అవుతుండగా.. అంతే నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 11.6 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా డెల్టా కాలువలకు నీటి విడుదల నిలిపివేసినట్టు తెలిపారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ కాదని.. ఆర్టీసీకి పరుగులు

- కర్నూలు దుర్ఘటన నేపథ్యంలో ట్రావెల్స్‌పై ఆర్టీఏ దాడులు
- ఆర్టీసీ బస్సులకు పెరిగిన ప్రయాణికుల తాకిడి
- కిటకిటలాడిన ఎన్టీఆర్ బస్టాండు
- చెన్నైకు అదనంగా మరో రెండు సర్వీసులు


ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

గుంటూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్టీఆర్ బస్టాండులో ప్రయాణికుల రద్దీ పెరిగింది. కర్నూలులో బస్సు దగ్ధం దుర్ఘటనతో ప్రైవేటు ట్రావెల్స్‌పై ఆర్టీఏ అధికారుల దాడులు చేపట్టారు. దీంతో ఆర్టీసీకి ప్రయాణికుల తాకిడి పెరిగింది. ప్రయాణికుల రద్దీ ఈ వారం రెట్టింపయ్యింది. గుంటూరు నుంచి ప్రతి ఆదివారం చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, వైజాగ్ వంటి దూర ప్రాంతాలకు సర్వీసులు పెద్ద ఎత్తున రాకపోకలు సాగిస్తుంటాయి. కాగా కర్నూలులో బస్సు దగ్ధం ఘటనతో ప్రజలను ఉలికిపాటుకు గురయ్యారు. ప్రైవేటు ట్రావెల్స్ సర్వీసుల కంటే ఆర్టీసీయే మేలంటూ బస్టాండ్‌కు పెద్ద ఎత్తున చేరుకుంటున్నారు. రాత్రి గుంటూరు, తెనాలి నుంచి బెంగళూరుకు వెళ్లే సర్వీసులకు ప్రయాణికులు ఫుల్ అయ్యారు. మరో వైపు గుంటూరు నుంచి చెన్నై వెళ్లే సూపర్ లగ్జరీ సర్వీసు బుకింగ్ ఫుల్ అవటంతో అదనంగా మరో రెండు సర్వీసులు చెన్నైకు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక హైదరాబాద్‌కు కూడా ప్రయాణికుల తాకిడి పెరిగింది. రద్దీకి అనుగుణంగా సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎన్‌టీఆర్ బస్టాండ్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (ఏటీఎం) సాంబశివ పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించారు.

## ఆజాద్‌కు తక్షణమే వైద్యసేవలు అందించాలి

- పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్

గుంటూరు సిటీ, అక్టోబర్ 26(ఆంధ్రజ్యోతి): ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఉన్న ఝర్‌పాడ హై సెక్యూరిటీ జైలులో అక్టోబర్ 15 నుంచి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న మావోయిస్టు ఆజాద్‌కు తక్షణమే వైద్య సేవలు అందించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం గుంటూరులో ఆయన మాట్లాడుతూ రాజకీయ ఖైదీ దున్నా కేశవరావు అలియాస్ ఆజాద్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు. గత శుక్రవారం నాటికి నిరవధిక నిరాహా రదీక్ష తొమ్మిదో రోజుకు చేరుకున్న సందర్భంగా ఆజాద్‌ను భువనేశ్వర్‌లోని క్యాపిటల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారని చెప్పారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం.. ఆయన తనపై నమోదైన అన్ని కేసులను త్వరగా పరిష్కరించడానికి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. అయితే ఆయన ప్రస్తుతం కాలేయానికి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్ హెపటైటిస్‌తో బాధపడుతున్నారని, దీని వల్ల పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలుస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో దున్నా కేశవరావుపై పెండింగ్‌లో ఉన్న కేసులను విచారించడానికి శ్రీకాకుళం జిల్లా గత శనివారం నుంచి ఒక ప్రత్యేక కోర్టు ఏర్పాటు అవుతున్నప్పటికీ, ఒడిశాలో ఆయనకు సంబంధించిన అనేక కేసులు ఇంకా పెండింగ్‌లో ఉన్న చోట ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి సమాచారం లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు.

### జేఆర్ఎఫ్ ప్రవేశ పరీక్షలో..

## వ్యవసాయ కళాశాల విద్యార్థులకు ఉత్తమ ర్యాంక్‌లు


జీఎస్ రంగనాథ్, 2వ ర్యాంక్


వి.ప్రత్యూష, 43వ ర్యాంక్


జి.బృహతి, 20వ ర్యాంక్

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఐసీఏఆర్-ఏఐఈఈఏ జాతీయ స్థాయి పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్షలో బాపట్ల వ్యవసాయ కళాశాలకు చెందిన బీఎస్సీ (ఆనర్స్ ఏజీ) 2021 బ్యాచ్ విద్యార్థులు ఉత్తమ ర్యాంక్‌లు సాధించారని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనా రాణి తెలిపారు. జీఎస్.రంగనాథ్.. ప్లాంట్ సైన్సెస్‌లో అఖిలభారత స్థాయిలో 2వ ర్యాంక్, వి.ప్రత్యూష ప్లాంట్ సైన్సెస్‌లో 43, మేడపాటి జీఎస్.సాహితి ప్లాంట్ బయోటెక్నాలజీలో 1, పి.హుస్సేన్‌ఖాన్ ప్లాంట్ బయోటెక్నాలజీలో 38, జి.బృహతి ఫిజికల్ సైన్సెస్‌లో 20, కె.మహిమ 161వ ర్యాంక్ సాధించారని వెల్లడించారు. అదేవిధంగా ప్లాంట్ సైన్సెస్, ఎంటమాలజీ, అగ్రానమిలో అనేక మంది విద్యార్థులు 10 నుంచి 50 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ప్లాంట్ సైన్సెస్‌లో 20మంది విద్యార్థులు అర్హత సాధించగా ఎంటమాలజీలో 14, అగ్రానమిలో 13, ప్లాంట్ బయోటెక్నాలజీలో ముగ్గురు, సోషల్ సైన్సెస్‌లో ఇద్దరు, ఫిజికల్ సైన్సెస్, స్టాటిస్టికల్ సైన్సెస్‌లో జాతీయ స్థాయిలో 200 నుంచి 900 వరకు ర్యాంకులు సాధించి భారతదేశంలోనే ప్రముఖ విశ్వవిద్యాలయాలైన ఐఏఆర్ఐ న్యూఢిల్లీ, ఐఏఆర్ఐ రాంచి, ఐజీకేవీ ఛత్తీస్‌ఘడ్, రాయపూర్, టీఎన్ఏయూ కోయంబత్తూరు, ఐవీఆర్ఐ ఉత్తరప్రదేశ్, యూ ఏఎస్ ధార్వాడ్, ఎస్కే యూఎస్‌టీ కశ్మీర్‌లో సీట్లు పొందినట్లు ఆమె తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులను ఆమె అభినందించారు.

# 7 నుంచి వీవీఐటీయూలో బాలోత్సవ్

- ప్రచార ప్రతులు ఆవిష్కరించిన చాన్సలర్ విద్యాసాగర్


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ తదితరులు

పెదకాకాని, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధిగాంచిన ప్రపంచ తెలుగు బాలల పండుగ బాలోత్సవ్ -2025 వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రాంగణంలో వచ్చే నెల 7 నుంచి 9వ తేదీ వరకునిర్వహించనున్నట్లు వీసీ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఆదివారం గుంటూరులో బాలోత్సవ్ సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన ప్రచార ప్రతులను ఆయన ఆవిష్కరించారు. వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు బాలోత్సవ్ ఒక మంచి వేదికన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, శాక్ విద్యార్థులు బాలోత్సవ్‌లో పాల్గొనే చిన్నారులకు సహకారం అందిస్తారని తెలిపారు. బాలోత్సవ్ విద్యార్థి సంధానకర్త టి.నవ్య మాట్లాడుతూ మూడు రోజులపాటు 20 అంశాలు 60 విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. వక్తృత్వం, తెలుగు పద్యం, తెలుగులోనే మాట్లాడుదాం, శాస్త్రీయ, జానపద నృత్యం, సంగీతం వంటి సాంస్కృతిక అంశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్ కోసం balotsav.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న ఎంట్రీ ఫాంలను పూర్తిచేసి పోస్టు చేయొచ్చని లేదా వెబ్‌సైట్‌లోని గూగుల్ ఫాంను పూర్తిచేసి అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు బాలోత్సవ్ సంధానకర్త నందిరాజు శివరామకృష్ణను 73862 25336 నంబరుకు సంప్రదించాలన్నారు.

## మొంథా తుపానుపై రైల్వే సన్నద్ధత ఏదీ?

- ఇప్పటి వరకు ఏర్పాటు చేయని హెల్ప్‌లైన్ నంబర్లు

గుంటూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఒకపక్క మొంథా తుపాను సముద్ర తీరానికి కదులుతోందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ.. రైల్వే శాఖ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్ట లేదు. కనీసం హెల్ప్‌లైన్ నంబర్లు కూడా ప్రకటించ లేదు. తుపాను ప్రభావం ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నప్పటికీ.. ప్రతిస్పందనగా రైల్వే శాఖ నుంచి ఎలాంటి బులెటిన్‌లు కూడా ఇప్పటి వరకు విడుదల కాలేదు. మొంథా తుపాను కాకినాడ వద్ద తీరం దాటొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తుపాను వల్ల గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, అలానే 28, 29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతోంది. గతంలో వచ్చిన తుపాన్లు కంటే దీని తీవ్రత ఎక్కువగా ఉంటుందని కూడా హెచ్చరిస్తోంది. దక్షిణ మధ్య రైల్వే హెడ్‌క్వార్టర్స్ నుంచి ఆదివారం సాయంత్రం వరకు డివిజన్ కార్యాలయాలకు ఎలాంటి ఆదేశాలు రాలేదని సమాచారం. ఐఎండీ చెబుతున్నట్లు భారీ వర్షాలు కురిస్తే రైల్వేస్టేషన్లు, రైలు మార్గాల్లోకి వర్షం నీరు చేరి నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది. వాగుల్లో నీటి ప్రవాహాలు పెరిగి రైలు మార్గాలు దెబ్బతినే అవకాశాలుంటాయి. దీంతో రైలు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుంది. ముందస్తు సమాచారం లేకుండా రైళ్ల రద్దు, దారి మళ్లింపులు చేస్తే ప్రయాణికులు ఇబ్బందులు పడతారు. విశాఖపట్నం - చెన్నై మార్గం అత్యంత రద్దీ రూట్లలో ఒకటిగా ఉంది. ఈ మార్గంలో గుంటూరు నుంచి విశాఖపట్టణం వైపునకు నిత్యం ఫలక్‌నుమా, జన్మభూమి, విశాఖ, ప్రశాంతి, అమరావతి(షాలిమార్), ఉదయ్, సింహాద్రి వంటి రెగ్యులర్ రైళ్లు ప్రయాణిస్తాయి. చెన్నై మార్గంలో నిత్యం చెన్నై, జనశతాబ్ది, వందేభారత్, నారాయణాద్రి, శబరి ఎక్స్‌ప్రెస్‌లు రాకపోకలు సాగిస్తుంటాయి. వేలాది మంది ప్రయాణికులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. ఈ నేపథ్యంలో మొంథా తుపానుని రైల్వే శాఖ తేలికగా తీసుకోకుండా తగిన సన్నద్ధత చర్యలు చేపట్టాలని రైల్వే వినియోగదారుల సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ఓవరాల్ ఛాంపియన్లుగా తూర్పుగోదావరి, విశాఖ

- ముగిసిన రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు


వెయిట్ లిఫ్టింగ్ విజేతలతో జబీన్, శ్రీఅనిత, ఉన్నం ఝాన్సీరాణి

దుగ్గిరాల, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటుగా, క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ జబీన్ పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు హైస్కూల్ ఆవరణలో జరుగుతున్న రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. మెడల్స్ ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జబీన్, శ్రీఅనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. యార్డు చైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి మాట్లాడుతూ.. గతంలో ఉద్యోగావకాశాల్లో క్రీడాకారులకు ఒకశాతంగా ఉన్న కోటాను 3 శాతానికి పెంచిందన్నారు. మంత్రి లోకేశ్ క్రీడాకారుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తూ ప్రోత్సాహిస్తున్నారని కొనియాడారు. అండర్-19 విభాగం (బాలికలు) ఓవరాల్ ఛాంపియన్‌గా తూర్పుగోదావరి జిల్లా, రన్నర్‌గా పశ్చిమగోదావరి జిల్లా జట్లు నిలిచాయి. బాలుర అండర్- 19 విభాగం ఛాంపియన్‌గా విశాఖపట్నం జిల్లా, రన్నర్‌గా కడపజిల్లా జట్లు నిలిచాయి. అండర్-17 (బాలికలు) ఓవరాల్ ఛాంపియన్‌గా తూర్పు గోదావరి, రన్నర్‌గా పశ్చిమ గోదావరి జట్లు నిలిచాయి. అండర్-17 బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌గా తూర్పుగోదావరి, రన్నర్‌గా కడప జట్లు ప్రతిభను చాటుకున్నాయి. మొత్తం పది కేటగిరీల్లో 13 జిల్లాల నుంచి వచ్చిన సుమారు 450 మంది పోటీల్లో పాల్గొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగ శిరీష, మాజీ కార్యదర్శి పీడీ మెల్లెంపూడి రవి, హెచ్ఎం బీవీ కృష్ణారావు, బి.శ్రీనివాసరావు, సీహెచ్ కొండయ్య, వి.రమేష్‌బాబు, బి.భాస్కరరావు, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెల్దుర్తికి సీఎం చంద్రబాబు రాక

- ఎమ్మెల్యే జూలకంటి తనయుడి వివాహ రిసెప్షన్‌కి హాజరు
- సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ కృష్ణారావు
- పాల్గొననున్న మంత్రి నారా లోకేశ్


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ కృష్ణారావు

మాచర్ల/వెల్దుర్తి అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తికి సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ రానున్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్‌రెడ్డి వివాహ రిసెప్షన్‌లో వీరు పాల్గొననున్నారు. ఈ మేరకు వెల్దుర్తిలోని టీటీడీ కల్యాణ మండపం ఎదురు దాదాపు పది ఎకరాల్లో పార్టీ శ్రేణులు, అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదివారం సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. రిసెప్షన్, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను సందర్శించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. జేసీ సూరజ్ గనోరే కూడా ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట గురజాల ఇన్‌చార్జి వెంకటరమణ, మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ బాషా, వెల్దుర్తి ఎస్ఐ సమందర్‌వలి, తహసీల్దార్ రాజశేఖర్‌నాయక్, ఎంపీడీవో ప్రసాద్ తదితరులు ఉన్నారు. సీఎం పర్యటించే ప్రాంతాన్ని జాగిలాలతో బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు జరిపింది. హెలిప్యాడ్ వద్ద ప్రత్యేక బృందాలు పరిశీలించాయి. హెలిప్యాడ్ నుంచి రిసెప్షన్ ప్రాంతానికి సీఎం చేరుకునేందుకు కార్‌వాన్ ఏర్పాటు చేశారు. ఎస్పీ, ముగ్గురు అడిషనల్ ఎస్పీలు, 27 మంది సీఐలు, 52 మంది ఎస్ఐలు, 750 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ యువనేతలు అక్కిరెడ్డి, చిరంజీవిరెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. 50 వేల మంది రిసెప్షన్‌కు హాజరుకావొచ్చని భావిస్తున్నారు. ప్రత్యేక వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు.

### పకడ్బందీగా భద్రతా చర్యలు

సీఎం పర్యటన నేపథ్యంలో అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ కృష్ణారావు తెలిపారు. ట్రయల్ రన్ నిర్వహించిన అనంతరం మాచర్లలోని మానుకొండ కల్యాణ మండపంలో పోలీసు అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని డ్రోన్లు, కెమెరాలతో బందోబస్తు నిర్వహించనున్నామన్నారు. అడ్మిన్ ఏఎస్పీ జేవీ సంతోష్, ఏఆర్ అదనపు ఎస్పీ సత్తిరాజు, క్రైం అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, ఇన్‌చార్జి డీఎస్పీ వెంకటరమణ, ఎస్‌బీ సీఐ సురేష్ బాబు పాల్గొన్నారు.

### నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.75
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

### బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ (కిలో) | 135, 144, 155 |
| చికెన్ విత్ స్కిన్(కిలో) | 260.00 |
| చికెన్ స్కిన్ లెస్(కిలో) | 270.00 |

# బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె





## ఎన్‌సీసీ విద్యార్థినుల ఎంపిక

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 10వ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ గుంటూరు డివిజన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కళాశాలలోని 30మంది విద్యార్థినులను ఎంపిక చేయటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులకు పరుగుపందెం, వివిధ రకాల పరీక్షలు నిర్వహించి బాలికలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఎన్‌సీసీ వలన భవిష్యత్తులో ఉద్యోగాలలో శారీరక మానసిక ధారుడ్యాన్ని పెంపొందించుకోవటానికి ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జీసీఐ జెస్సి, ఎన్‌సీసీ కేర్ టేకర్ నవభాను పాల్గొన్నారు.



బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీకి ఎంపికైన విద్యార్థినులతో కళాశాల అధ్యాపకులు

## నేడు పీజీఆర్‌ఎస్ కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా కలెక్టరేట్‌లో సోమవారం జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం కూడా తాత్కాలికంగా రద్దు చేయటం జరిగిందని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

## బ్లీచింగ్, సున్నం నిల్వలు సిద్ధం చేసుకోవాలి : ఆర్డీవో

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణకు అవసరమైన మెటీరియల్‌ను సిద్ధం చేసుకోవాలని ఆర్డీవో పి.గ్లోరియా తెలిపారు. మండలంలోని ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి నందిరాజుతోట పంచాయతీ కార్యాలయంలో ఉన్న బ్లీచింగ్, సున్నం నిల్వలను ఆమె పరిశీలించారు. గ్రామ కార్యదర్శి పల్నాటి శ్రీరాములతో కలిసి తుఫాన్ అప్రమత్తత గురించి గ్రామంలో తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్‌కు ఆరోగ్యశాఖ చర్యలు

● డీఎం హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా ఆరోగ్యశాఖ సన్నద్ధత చర్యలు చేపట్టినట్లు డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ తెలిపారు. ఈ విషయమై ఆదివారం ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టిందన్నారు. తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్న తీరప్రాంత మండలాలలో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర చికిత్స పరికరాలు, ఔషధాలు, పాముకాటు మందులు, ఓఆర్‌ఎస్ ద్రావణాలు, ప్రథమ చికిత్స సామగ్రి సమృద్ధిగా నిల్వ చేశామన్నారు. వర్షపునీరు కలిసిన తాగునీటిని వినియోగించరాదని, అనారోగ్య లక్షణాలు కనబడిన వెంటనే పునరావాస కేంద్రాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో, సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు. జిల్లా కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు పాటు వైద్య సహాయం, సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. కంట్రోల్ రూమ్ ఫోన్‌నెంబరు 08643-293668 అని తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ విజయమ్మ

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గ్రామాలలో తుఫాన్ హెచ్చరికలు



రామచంద్రపురంలో తుఫాన్‌పై ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్న నారాయణ భట్టు

బాపట్లరూరల్, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ ఆదేశాల మేరకు తీరప్రాంత గ్రామాలైన పాండురంగాపురం, రామచంద్రపురం, హనుమాన్ నగర్ తదితర గ్రామాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో తుఫాన్ జాగ్రత్త చర్యలపై జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణభట్టు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బృందం రమణబాబు, ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఇంటిచుట్టూ చేరిన వర్షపు నీరు

కర్లపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పేరలి పంచాయతీ పరిధిలో పాతపాలెంలో నివసిస్తున్న చేబ్రోలు వజ్రమ్మ ఇంటి చుట్టూ ఎడతెరిపి లేకుండా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా వర్షపునీరు చుట్టుముట్టింది. చేబ్రోలు వజ్రమ్మ ఇంటి నుంచి బయటకెళ్ళటానికి వర్షపునీటితో నానా ఇబ్బందులు పడుతున్నది. పంచాయతీ అధికారులు స్పందించి ఇంటి చుట్టు ఉన్న వర్షపు నీరును బయటకు తరలించి సున్నం బ్లీచింగ్ చల్లించాలని ఆమె అధికారులను వేడుకున్నారు.



వజ్రమ్మ ఇంటిని చుట్టుముట్టిన వర్షపునీరు

## ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తాం : కొండమూది

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రజలకు, ప్రభుత్వానికి బీజేపీ శ్రేణులు వారధులుగా పని చేస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు తెలిపారు. ఈవిషయమై ఆదివారం బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్ భారీ నుంచి ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గాల వారిగా ఇన్‌చార్జిలను నియమించి సహాయక చర్యలు చేపట్టే ఏర్పాటు చేస్తామన్నారు. వేమూరుకు సుగుణ గణేష్, వెంకయ్యనాయుడు, దాసులను, రేపల్లెకు మోపిదేవి శ్రీనివాస్, బొజ్జవరపు సురేష్, జక్కా శ్రీనివాస్‌యాదవ్‌లను, బాపట్లకు కొత్రా వెంకటరామకృష్ణ, కొక్కిలిగడ్డ శ్రీనివాస్, పేరిరెడ్డి, చీరాలకు కాకర్ల వెంకటేశ్వర్లు, పామాంజి రాంబాబు, రాజేష్‌లను నియమించినట్లు తెలిపారు. వీరు ఆయా మండలాలలో ఉన్న బీజేపీ నాయకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని బంగారుబాబు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు బ్రహ్మండం బాలనారాయణ, కొత్రా వెంకటరామకృష్ణ పాల్గొన్నారు.



# శిథిలమవుతున్న తుఫాన్ షెల్టర్లు

● పిచ్చిమొక్కలు పెరిగి బీటలువారుతున్న గోడలు

● పట్టించుకోని అధికారులు

రేపల్లె, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : తీరప్రాంతంలో తుఫాన్‌ల నుంచి రక్షణ పొందేందుకు 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం సముద్రతీరప్రాంతంలో కోట్లాది రూపాయలు వెచ్చించి తుఫాన్ షెల్టర్లను నిర్మించారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో వాటి ఆలనాపాలన చూడకపోవటంతో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయి గోడల్లోకి చొచ్చుకుని వెళ్ళి బీటలుగా మారాయి. నిజాంపట్నం హార్బర్ ఎక్స్‌మిలటరీ కాలనీలోని తుఫాన్ షెల్టర్‌కు పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగి గోడల్లోకి చొచ్చుకుని వెళ్ళటంతో గోడలు బీటలువారుతున్నాయి. తుఫాన్ ప్రభావం నుంచి ప్రజలు సురక్షితంగా ఉండేందుకు సముద్ర తీరం వెంట 8 తుఫాన్ షెల్టర్లు ఒక్కొక్క తుఫాన్ షెల్టరుకు రూ.2.5 కోట్లుపైనే వెచ్చించి నిర్మించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి తుఫాన్ షెల్టర్లకు మరమ్మతులు చేయించాలని తీరప్రాంత వాసులు కోరుతున్నారు.

### తుఫాన్ షెల్టర్‌లో ధాన్యం నిల్వలు

నిజాంపట్నం మండలం చెక్కావారిపాలెం తుఫాన్ షెల్టర్‌లో కొందరు ప్రైవేటు వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా ధాన్యాన్ని నిల్వ ఉంచారు. అధికారులకు పలుమార్లు తెలిపినా కనీసం పట్టించుకున్న దాఖలాలులేవు. తుఫాన్ ప్రభావం ఉంటుందని అధికారులు చెబుతున్నా నిల్వ ఉన్న ధాన్యాన్ని తొలగింపు చర్యలు మాత్రం చేపట్టలేదు. తుఫాన్ సంభవిస్తే ప్రజలు ఎక్కడ తలదాచుకోవాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కోట్లాది రూపాయలు పెట్టి నిర్మించిన తుఫాన్ షెల్టరు గోడౌన్‌గా కొందరకు ఉపయోగపడుతుందని ఆయాప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు దృష్టిసారించి తుఫాన్ షెల్టర్‌లో ధాన్యం నిల్వలను తొలగించాలని చెక్కావారిపాలెం గ్రామస్థులు కోరుతున్నారు.



తుఫాన్ షెల్టర్ వెనుకభాగంలో లోపలకు చొచ్చుకు వెళ్ళిన పిచ్చిచెట్లు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● పుకార్లు నమ్మవద్దు

● కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిధిలో మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ ప్రజలకు పలుసూచనలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రతకు సంబంధించి పలుసూచనలు చేశారు. సోషల్ మీడియాలో లేదా ఇతరుల ద్వారా వచ్చే తప్పుడు సమాచారం, పుకార్లను నమ్మవద్దని, భయాందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు వెళ్ళవద్దని సూచించారు. పాతభవనాలు, చెట్లు, విద్యుత్ వైర్లు వంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. శుభ్రమైన తాగునీరు, ఆహారం, మందులు, బ్యాటరీలు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు ముఖ్య పాత్రలు వంటి అత్యవసర కిట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. మత్స్యకారులు సముద్రం లేదా, వాగులలో చేపల వేటకు వెళ్ళకూడదని, సహాయం అవసరమైతే జిల్లా కంట్రోల్ రూమ్ 08643-220226 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

### అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో

కర్లపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా అన్నారు. కర్లపాలెం తహసీల్దార్ కార్యాలయానికి ఆమె ఆదివారం ఉదయం విచ్చేశారు. తుఫాన్ కారణంగా మండలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ షాకీర్ పాషాను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీదేవి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఆర్డీవో పి.గ్లోరియా

### తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి : డిప్యూటీ కలెక్టర్

భట్టిప్రోలు (కొల్లూరు), అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్‌పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ ఎం.నాగిరెడ్డి అన్నారు. భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, ప్రభుత్వ అధికారులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ, తుఫాన్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై పలు సూచనలు చేశారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న గోడలు, పైకప్పు, చెట్లు కూలే ప్రమాదం ఉన్నందున అలాంటి చోట్ల ఉండకూడదన్నారు. గర్భిణులు ముందస్తుగానే సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, ప్రసవ సమయం దగ్గరగా ఉంటే వైద్యశాలల్లో చేరాలని సూచించారు. గ్రామ స్థాయి అధికారుల నుంచి వచ్చే హెచ్చరికలు, సూచనలు పాటించాలని ఏదైనా సమస్యలు ఏర్పడితే రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 8179886300కు తెలియపరచాలన్నారు. మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి

### రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

కొల్లూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ నేపథ్యంలో కొల్లూరు రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. తుఫాన్ బుధవారం వరకు తీవ్రంగా ఉంటుందని ఈ నేపథ్యంలో మండల గ్రామాల్లో గ్రామ స్థాయి అధికారులు అక్కడే ప్రజలకు అందుబాటులో ఉండి తక్షణ చర్యలు అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నిత్యవసర సరుకులు కూడా ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా బాలింతలు, వృద్ధులు, చిన్నపిల్లలు, రోగులు, సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. తుఫాన్ కారణంగా సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను కూడా రద్దు చేసినట్లు చెప్పారు. కొల్లూరు మండలానికి తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉండబోతుందన్నారు. కంట్రోల్ రూమ్ నెం.7794894544లో సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు.

● అమృతలూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుపాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కె.నెహ్రూ బాబు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో ఆదివారం మండల స్థాయి అధికారులకు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ తుపాను తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతుల కు, ప్రజలకు పలు సూచనలు చేయాలన్నారు. తీవ్ర స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పల్లపు ప్రాంతాల్లోని ప్రజలను తరలించాలన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఏఆర్ డీఎస్పీ విజయసారథి ఆర్ఐ మౌలుద్దీన్ తదితరులు

## కర్లపాలెంలో వాకథాన్ ర్యాలీ

కర్లపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా కర్లపాలెం మండలంలోని కొత్తనందాయపాలెంలో వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది, మానవతా స్వచ్ఛంద సేవాసమితి బృందం, హైవెండ్ హైస్కూల్, పలు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఏఆర్‌డీఎస్పీ విజయసారధి, ఆర్ఐ మౌలాలుద్దీన్, ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో 70 మంది పోలీసులు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది, పలు పాఠశాలల విద్యార్థులు కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, మందపాటి పరమానందకుమార్, తూనుగుంట్ల లలితబాబు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ హాస్పిటల్ సిబ్బంది వైద్య సేవలు

కర్లపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 200 మంది రోగులకు గుంటూరు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్య బృందం ఆదివారం వైద్య సేవలందించారు. కర్లపాలెంలోని ఆర్యవైశ్య సంఘం మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. రమేష్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ వివేక్ వీరంరెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ దీప్తి, డాక్టర్ భానుతేజ, జనరల్ డాక్టర్ విజయ్, డాక్టర్ పోతినేని రమేష్‌బాబు బృందం, డాక్టర్ భరత్, తూనుగుంట్ల వెంకటసుబ్బారావు, పరమానందకుమార్, పెనుమెత్స నాగరాజు, బాలాజిరెడ్డి, బొమ్మనబోయిన సాంబయ్య పాల్గొన్నారు.

## పోలీసురావుకు ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డు

కర్లపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఇనకొల్లు పోలీసురావుకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డును గుంటూరులో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు నుంచి అందుకున్నట్టు ఆదివారం తెలిపారు.

## శ్రీలింగోద్భవదేవస్థానంలో ప్రత్యేక పూజలు

పిట్టలవానిపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలులో ఉన్న శ్రీలింగోద్భవ దేవస్థానంలో కార్తీక ఆదివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. శ్రీలింగోద్భవస్వామి, పార్వతి అమ్మవార్లకు భక్తులు పూజలు చేశారు. ఆలయ అర్చకస్వాములు సాంబమూర్తి, దేవస్థానం చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు, త్రిముఖ దేవాలయాల ఈవో జి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## శ్రీబగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు



పిట్టలవానిపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు. భక్తులు మొక్కుబడులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకులు నాగుల శ్రీనివాసరావు, కొండవీటి శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, ఆలయసిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

పిట్టలవానిపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంగుపాలెం, కోడూరు గ్రామాల పరిధిలో ఎస్పీ ఆదేశాల మేరకు చందోలు పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకట శివకుమార్ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎస్ఐ వెంకటశివకుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ద్వారా భద్రత, నిఘా, రియల్ టైమ్ పర్యవేక్షణ వంటి సంఘటనలు రికార్డులు చేయటం జరుగుతుందని తెలిపారు. పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ఎస్ఐ వెంకటశివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో చందోలు పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న ఎస్ఐ వెంకటశివకుమార్, సిబ్బంది

## బీజేపీ మండల అధ్యక్షుడిగా మణికంఠ

కర్లపాలెం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడిగా గానగంధర్వులు, రఘుకుల తిలక్ కొండలు స్వామి తనయుడు పసుపులేటి మణికంఠను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు నియమించారు. ఈసందర్భంగా మణికంఠ మాట్లాడుతూ మండలంలో బీజేపీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో విశేష కృషి చేస్తానన్నారు. మణికంఠకు బీజేపీ కండువాను కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, పిట్టు సాంబిరెడ్డి, పిట్టు శ్రీనివాసరెడ్డి, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొని మణికంఠకు శుభాకాంక్షలు తెలిపారు.



బీజేపీ మండల అధ్యక్షుడిగా మణికంఠను నియమిస్తున్న జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చుండూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన రూ.4.87 లక్షల చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదివారం గుంటూరు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. పెదగాదెలవర్రుకు చెందిన నవీన్‌కు రూ.58,601, హేమంత్‌కుమార్‌కు రూ.55,250, సీతారామయ్యకు రూ.42,450, చుండూరుకు చెందిన వెంకటనాగార్జునకు రూ.83,916, భాగ్యమ్మకు రూ.32,100, పెదసాంబయ్యకు రూ.10 వేలు, మోదుకూరుకు చెందిన కొల్లి అంజమ్మకు రూ.87,729, పెనుగుదురుపాడుకు చెందిన సాంబశివరావుకు రూ.42,800, ఆలపాడుకు చెందిన చేతయ్యకు రూ.41,800, యడ్లపల్లికి చెందిన జాస్తి సామ్రాజ్యంకు రూ.32,723ల చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అందించారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

## సురక్ష యాప్‌తో నకిలీ మద్యాన్ని గుర్తించవచ్చు

● ఎక్సైజ్ సీఐ రవి

వేమూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మద్యం వినియోగదారులు సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించే విషయంపై అవగాహన కలిగి ఉండాలని ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. స్థానిక మద్యం షాపులో సురక్ష యాప్ క్యూఆర్ కోడ్‌పై మద్యం వినియోగదారులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మద్యం దుకాణం వెలుపల సురక్ష యాప్ క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉంటుందన్నారు. మద్యం వినియోగదారులకు అనుమానం వచ్చినట్లయితే సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించే అవకాశం ఉందన్నారు. సురక్ష యాప్ క్యూఆర్ కోడ్‌పై వినియోగదారులకు అవగాహన కలిగించే కరపత్రాలు అందిస్తున్నామని చెప్పారు. ఎస్ఐ శ్రీరాం శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.



సురక్ష యాప్ గురించి వివరిస్తున్న ఎక్సైజ్ సీఐ రవి

## డిప్యూటీ ఎంపీడీవోగా నిరంజన్‌రావు బాధ్యతలు స్వీకరణ

కొల్లూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ ఎంపీడీవోగా ఎస్.నిరంజన్‌రావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కొల్లూరు డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీపై వచ్చిన ఆయన గతంలో డీపీఆర్‌సీ, జిల్లా ప్రజా పరిషత్ గుంటూరులో విధులు నిర్వహించి పదోన్నతిపై కొల్లూరుకు బదిలీ అయ్యారు.



నిరంజన్‌రావు

## క్విజ్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక

చెరుకుపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లిలో ఆదివారం జరిగిన మండల స్థాయి ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ క్విజ్ పోటీలలో కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని బొర్రురూపాశ్రీ మొదటి బహుమతి, జడ్‌పీహెచ్‌ఎస్ చెరుకుపల్లిలో చదువుతున్న ఎం.శ్రావణప్రియ టెన్త్‌క్లాస్ విద్యార్థిని ద్వితీయ బహుమతి, జడ్పీహెచ్‌ఎస్ గుళ్ళపల్లిలో 9వ తరగతి చదువుతున్న ఎస్.సంజనలక్ష్మి తృతీయ బహుమతిని పొందారు. వీరంతా ఈనెల 30వ తేదీన రేపల్లెలో జరిగే నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికయ్యారని మండల విద్యాశాఖాధికారి లాజర్ తెలిపారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

## కులభేదాలు లేని హిందూ సమాజం నిర్మాణం కావాలి

● సమరసత సేవా ఫౌండేషన్ తెలుగు రాష్ట్రాల ప్రతినిధి అమరలింగన్న

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : కులభేదాలు లేని హిందూ సమాజ నిర్మాణం కావాలని సమరసత సేవా ఫౌండేషన్ తెలుగురాష్ట్రాల ప్రతినిధి అమరలింగన్న తెలిపారు. బాపట్ల కాపు కల్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్, రాష్ట్ర పయోజనుల సంస్కృతి విభాగాల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి అమరలింగన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పరియోజన ప్రముఖులైన అర్చకులు, పురోహితులు, కళాకారులు, సిద్ధాంతులు సమాజంలో హిందూ ధర్మం గొప్పతనాన్ని తెలియజేస్తూ కుల బేదభావాలు లేకుండా హిందువులందరు ఐక్యంగా ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రముఖ్ కొండారెడ్డి, రాష్ట్ర సహాయ కన్వీనర్‌లు ముద్దు సాయిరాం, తులసీ సూర్యప్రకాష్, శ్రీనివాసుల శ్రీనివాస్, రాయపూడి అంకమ్మచౌదరి, చిల్లా సత్యనారాయణ, బొలగాని విజయలక్ష్మి, మోదడుగు సూరిబాబు, జంజనం హేమశంకరరావు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అమర లింగన్న

## ప్రపంచ ఖ్యాతి తెచ్చిన గూగుల్ డేటా : కొల్లా

బాపట్ల, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్‌ల విజన్, విశేష కృషితో లక్షా 36 వేల కోట్ల గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తెచ్చి దేశం మాత్రమే కాక ప్రపంచం మొత్తం ప్రశంసలు అందుకోవటం ప్రతి తెలుగువాడికి గర్వకారణమని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఒప్పందంపై వైసీపీ అసత్య పిశాచ ప్రచార గణాలు పర్యావరణానికి ప్రమాదమని, ఉద్యోగాలు రావని, ప్రపంచంలోని అనేక దేశాలు డేటా సెంటర్‌ను వ్యతిరేకించాయని, నష్టదాయకమంటూ తప్పుడు ప్రచారం చేసినప్పుడు జగన్ ఎందుకు ఖండించలేదని కొల్లా ప్రశ్నించారు? నేడు గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుతో ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందన్నారు. చంద్రబాబు విజన్‌కు ప్రపంచఖ్యాతి ఆంధ్రప్రదేశ్‌కు సాంకేతికంగా గేమ్‌ఛేంజర్ గూగుల్ డేటా సెంటర్ అని కొల్లా పేర్కొన్నారు.

# మొక్కజొన్న రైతుల్లో కలవరం

- ఇప్పటికే వర్షాలు గాలులకు పడిపోయిన పైరు
- తుపాను హెచ్చరికతో మరింత నష్టపోతామని ఆందోళన

మార్టూరు, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): మొంథా తుపానుతో మండలంలో మొక్కజొన్న పంట సాగుచేసిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షం కన్నా భారీ గాలులు వీచినట్లయితే పంట పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో మండలంలో 360 ఎకరాలు మొక్కజొన్న సాగు చేశారు. మూడు నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు తాను సాగు చేసిన 7 ఎకరాలు మొక్కజొన్న పంట నేలకు ఆనినట్లు రైతు తన్నీరు శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఇకప్రస్తుతం తుపాను ప్రభావంతో మరింతగా గాలులతో కూడిన వర్షం కురిస్తే పంట పూర్తిగా నేలపాలవుతుందని ఆందోళనకు గురవుతున్నారు. సోమవారం నుండి తుపాను ప్రభావం వ్యాపించే అవకాశం ఉండడంతో మరింతగా ఈ పంటలు దెబ్బతినే అవకాశం ఉంది.

**కూరగాయల పంటలకు నష్టం**

మండలంలో కూరగాయల పంటలు సాగుచేసిన రైతులు మూడురోజుల క్రితం కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నట్లు రైతులు చెబుతున్నారు. మండలంలోని బొల్లాపల్లి, వలపర్లలో 500 ఎకరాల్లో కూరగాయలు సాగయ్యాయి.

యద్దనపూడి మండలంలో

యద్దనపూడి మండలంలో తుఫాను ప్రభావాన్ని ఎదొర్కొనేందుకు మండల అధికారం యంత్రాంగం చర్యలు చేపట్టింది. తహసీల్దారు కే.రవికుమార్, ఎంపీడీవో, విద్యుత్ ఏఈ, ఆర్‌డబ్లుఎస్ అధికారులు ఆదివారం తుపాను నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

పంగులూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపాన్‌గా రూపాంతరం చెందుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రేణంగివరం ఎస్.ఐ.వినోద్‌బాబు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఇంటిలోనే ఉండాలని, బయటకు వెళ్ళవద్దని సూచించారు. విద్యుత్ పరికరాల వినియోగం నిలిపివేయడంతోపాటు తాగునీరు, నిత్యావసరాలు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. చెట్లకింద, విద్యుత్‌తీగల సమీపంలో నిలువరాదని కోరారు. ప్రభుత్వ సూచనలను విధిగా పాటించాలన్నారు.

వాడరేవు(చీరాల) : మొంథా తుఫాన్ ప్రభావంతో ఎటువంటి నష్టం వాటిల్లకుండా సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, డీఎస్పీ ఎండీ మొయిన్ అన్నారు. ఇప్పటికే వాతావరణశాఖ భారీ తుఫాన్ సూచించిన నేపథ్యంలో వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బయ్యపాలెం తీరప్రాంతాల్లో ప్రత్యేక రక్షణ పాయింట్‌లు ఏర్పాటు చేశారు. ఈక్రమంలోనే ఆదివారం పాయింట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విపత్కర సమయాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లుపై చర్చించారు. వేటకు నిషేదాజ్ఞలు విధించినట్లు చెప్పారు. వారి వెంట డీఎల్‌డీవో పద్మావతి, తహసీల్దార్ గోపీకృష్ణ, ఎస్సై జనార్ధన్ ఇతర సిబ్బంది ఉన్నారు.

బల్లికురవ : మొంథా తుపానుపై గ్రామస్థాయి నుంచి మండల స్థాయి అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి వి. వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేజీబీవీ విద్యాలయం, ప్రాథమిక వైద్యశాలలో విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా జనరేటర్ సౌకర్యం కల్పించాలన్నారు. అలానే వాగులు వంకలు వచ్చే ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఎవరైన లోతట్టు ప్రాంతంలో ఉంటే వారిని పునరావస కేంద్రాలకు తరించాలన్నారు. మూడు రోజుల పాటు తుపాను ప్రభావం ఉంటుందన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలకు దండోరా ద్వారా తుపానుపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులు అందరు అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ రవినాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, డిప్యూటీ తహసీల్దార్ ప్రహర్ష, ఆర్‌అడబ్ల్యూఎస్, గృహనిర్మాణ శాఖ ఏఈలు, గిరినాయక్, దుర్గాప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బల్లికురవ: మొంథా తుపాను ప్రభావంతో రైతుల గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయి. ఖరీఫ్ పంటలు చేతికందే సమయంలో తుపాను రావడంతో ఈ ప్రభావం ఎంతవరకు ఉంటుందో అని వారు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండడంతో రైతులు దేవుడిపై భారం వేసి పంటల వైపు చూస్తున్నారు. బల్లికురవ మండలంలోని చెన్నుపల్లి, అంబడిపూడి, గుంటుపల్లి, కొత్తపాలెం, కొమ్మినేనివారిపాలెం, వైదన, ముక్తేశ్వరం గ్రామాలలో రైతులు మొక్కజొన్న, సజ్జ పంటలను సాగు చేశారు. ఇప్పుడు కొందరు రైతులు సాగు చేసిన పంట కోత దశలో ఉండగా కొందరికి కండే దశలో ఉన్నాయి. ఈ సమయంలో భారీ వర్షాలు కురిస్తే పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు లబోదిబో మంటున్నారు. అలానే పలు గ్రామాలలో రైతులు పత్తి, మిర్చి బొప్పాయి, కూరగాయాల పంటలను సాగు చేసి ఉన్నారు. ఈ పంటలు కూడా వర్షాలకు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. మరో మూడు రోజుల పాటు రైతులు దినదిన గండంగా పంట పొలాలవైపు చూస్తున్నారు.



మార్టూరు మండలం వలపర్లలో పడిపోయిన మొక్కజొన్న పైరు

**తుపాను షెల్టర్లుగా 18 కేంద్రాల ఏర్పాటు**

మార్టూరు : మొంథా తుపాను ప్రభావంతో మండలంలోని గ్రామాలలో ఇబ్బందులు పడే ప్రజానీకం కోసం 18 పునరావాస కేంద్రాలను ఎంపిక చేసినట్లు తహసీల్దార్ టి.ప్రశాంతి ఆదివారం తెలిపారు. మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలో 18 కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. వాటిలో ఆదివారం మార్టూరులోని జడ్పీ హైస్కూల్‌ను మండల ప్రత్యేకాధికారి బాషా, ఆర్ఐ అశోక్‌లు పరిశీలించారు. అదేవిధంగా సోమవారం ఉదయం నుంచి ఈ కేంద్రాల వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తారన్నారు. వాటిలో విద్యుత్, తాగునీరు తదితర వసతులను ఏర్పాటు చేస్తామన్నారు.

**ప్రజలకు ఇబ్బంది లేకుండా అప్రమత్తంగా ఉండాలి**

ఇంకొల్లు : ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ కారణంగా మండల పరిధిలోని అన్నీ గ్రామ పంచాయితీల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులను సైతం అప్రమత్తం చేస్తామన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగుచర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బంది పారిశుధ్యం కార్మికులను అప్రమత్తంగా ఉంచామన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**అద్దంకిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

అద్దంకి : మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో కమాండ్ కంట్రోలు రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ రవీంద్ర తెలిపారు. అద్దంకి పట్టణ ప్రజలకు తుఫాన్ సమయంలో అవసరమైతే 9342929342ను సంప్రదించాలన్నారు.

మొంథా తుఫాన్ నేపద్యంలో ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు తెలిపారు. విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలన్నారు. స్తంభాలు పడినా, విద్యుత్ వైర్లు తెగినా తాకరాదన్నారు. వెంటనే కం ట్రోల్ రూమ్ 9490611613, టోల్‌ఫ్రీ నంబరు 1912 కు సమాచారం అందించాలన్నారు.







బల్లికురవలో సమీక్షిస్తున్న తహసీల్దార్, దెబ్బతిన్న మొక్కజొన్న పైరు, చీరాలలో రక్షణ పాయింట్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డీవో

## అవీ..ఇవీ..

### ట్రావెల్స్ యజమానులు తప్పనిసరిగా నిబంధలను పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై సురేష్

ఇంకొల్లు, అక్టోబరు 26, (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు ట్రావెల్ యజమానులు, సిబ్బం ది తప్పనిసరిగా రహదారి భద్రతా నియమాలను పాటించాలని, ఇంకొల్లు సర్కిల్ సీఐ వై.వీ. రమణయ్య సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఇంకొల్లు మండలంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణీకులను తరలిస్తున్న ప్రైవేటు బస్సు ట్రావెల్‌కు సంబంధించిన యజమానులు, సిబ్బందికి రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కలిగించారు. రోడ్డు ప్రమాదాల దృష్ట్యా వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి రోజు డ్రైవర్లకు ఆల్కహాల్ పరీక్ష తప్పనిసరని, హెవీ లైసెన్సు కలిగిన వారిని మాత్రమే డ్రైవర్‌గా నియమించాలన్నారు. అర్ధరాత్రి వేళలలో పోలీసులు చేపట్టే ఫేస్‌వాష్ కార్యక్రమానికి సహకరించి ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు తరలించాలని సూచించారు. ఇంకొల్లు ఎస్సై సురేష్ మాట్లాడుతూ మార్గమధ్యంలో ఎటువంటి అవాంతరాలు ఎదురైనా 112, 100 నంబర్లకు, స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు.

### సీపీడబ్ల్యూ స్కీంల ద్వారా ప్రజలకు తాగునీరు



వైదనలో రక్షిత మంచి నీటి పథకాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు

బల్లికురవ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని మండలాల్లో సీపీడబ్ల్యూ స్కీంల ద్వారా ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందిస్తున్నావని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం. అనంతరాజు తెలిపారు. మండలంలోని వైదన గ్రామంలో ఉన్న రక్షిత మంచి నీటి పథకాన్ని ఎస్ఈ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రక్షిత మంచినీటి పథకాల ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు అందేలా జలజీవన్ మిషన్ ద్వారా ప్రత్యేక పైపులైన్లను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. ప్రజలకు శుద్ధి చేసిన నీటిని మాత్రమే విడుదల చేయాలన్నారు. ఎక్కడ లోపాలు లేకుండా స్కీంలను వినియెగంలోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. అలానే మొంథాన్ తుఫాను ప్రభావంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా ట్యాంకులను నీటిని నింపాలన్నారు. గ్రామాలలో తాగు నీటి ఇబ్బందులు రాకుండా సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ పరిశీలనలో తెలుగు యువత మండల నాయకులు పోగుల చంద్రశేఖర్, ఏఈ గిరినాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

### ఈవోఆర్‌డీగా సత్యనారాయణకు ఉద్యోగోన్నతి

పర్చూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు ఇన్‌చార్జ్ ఈవోఆర్‌డీగా విధులు నిర్వహిస్తున్న కొనసా సత్యనారాయణకు ఈవోఆర్‌డీగా ఉద్యోగోన్నతి లభించింది. దీంతో ఆయన్ను ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ విధి నిర్వహణలో సత్యనారాయణ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



అధికారులతో రివ్యూ నిర్వహిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న

పర్చూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుపాను నేపథ్యంలో అధి కారులు అప్రమత్తంగా ఉండాలని పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న అన్నారు. ప్రజల భద్రతకు సంబంధించి కలె క్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు పలు సూచనలు చేశారు. ఆదివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. తుపాను ప్రభావంతో ఎలాంటి ప్రాణహాని జరగ కుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఏమైనా సమస్య వస్తే అందుబాటులో ఉండే విధంగా వసతి గృహాలను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యూమ్నకుమార్, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎస్సై జివి. చౌదరి, ఈవోఆర్‌డీ సత్యనారాయణ, ఆయా శాఖల ఆధికారులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో మాజీ సైనికుడు మృతి



మాధవరావు (ఫైల్)

ఈపూరుపాలెం (చీరాల), అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండల పరిధిలోని ఈపూరుపాలేనికి చెందిన మాజీ సైనికుడు కొమ్మనబోయిన మాధవరావు మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంత్య క్రియలు ఘనంగా నిర్వహించారు. మాజీ సైనికులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆయన పార్థీవ దేహంపై మువ్వన్నెల జెండాకప్పి నివాళులు అర్పించారు. మృతిపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పారు. ఆయన వెంట ఉపాధ్యక్షులు వెంకటకృష్ణారావు, సెక్రటరీ మొయినుద్దీన్, ట్రెజరర్ యల్లమంద, తదతరులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్యశిబిరం విజయవంతం

- పరీక్షలకు 1,224 మంది హాజరు

వాడరేవు(చీరాల), అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండల పరిధిలోని వాడరేవు రామానంద ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. 1224 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వేకువజాము నుంచే ప్రారంభమైన కార్యక్రమానికి ప్రజలకు ఇబ్బందులు లేకుండా మేనేజర్ నారాయణం సురేష్ పలు జాగ్రత్తలు చేపట్టారు. శిబిరంలో డా.రాజరాజేశ్వరీ, డా.కమలా రాజేశ్వరీ, డా.లలిత్ ప్రకాష్, డా.పేట శ్రీకాంత్, డా.ప్రకాష్ హాజరయి పరీక్షలు నిర్వహించారు.

### పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధి



పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

అద్దంకి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధితోపాటు ఏకాగ్రత మెరుగుపడుతోందని, అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు అన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా ఆదివారం స్థానిక కమటేశ్వర ఆలయంలో విద్యార్థులతో దిన పత్రికలు, చెకుముకి, మ్యాగజైన్స్, నీతి కథలు చదివించారు. కార్యక్రమంలో విశ్రాంత గ్రంథపాలకుడు సుగుణరావు, కావూరి రఘుచంద్, తంగా శ్రీనివాసరావు, జ్యోతి రమేష్, ఎర్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు సురక్షిత నీరు

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- మార్టూరు తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాంబశివరావు

మార్టూరు, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): గ్రామాలలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన మంచినీటిని తాగునీటిగా అందిస్తున్నామని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం మార్టూరులోని తండాలో ఎఫర్ట్ ఏకం అమెరికా స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్‌వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే మొదట వారికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. సాగర్ జలాలను రక్షిత మంచినీటి పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్నామన్నారు. అయితే కొన్ని చోట్ల గ్రామాలలో ఆర్‌వో ప్లాంట్లు ప్రజలకు తాగునీటిని అందిస్తున్నాయన్నారు. తండాలో ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన ఎఫర్ట్ సంస్థ సేవా కార్యక్రమాలను పలువురు ఆదర్శంగా తీసుకోవాలని, సంస్థ డైరెక్టర్ జాష్టి వెంకట మోహనరావును అభినందించారు. సంపాదించిన సొమ్ములో ఎంతో కొంత సమాజానికి, పేదలకు అందించడం ద్వారా జీవితానికి సంతృప్తి లభిస్తుందన్నారు. తరువాత తండాలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడు కాల్వలకు, కల్వర్టులను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు.

**అరకు కాఫీ షాప్ ప్రారంభం**

మార్టూరు కూడలి నుంచి రాజుపాలెం రోడ్డుకు వెళ్లే సర్వీసు రోడ్డులో సెర్ప్, డీఆర్‌డీఏ సహకారంతో డ్వాక్రా మహిళ షేక్ షాజియా భాను ఏర్పాటుచేసిన అరకు కాఫీ షాపును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కాఫీని రుచి చూశారు. తరువాత ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ఆర్థికంగా బలపడాలన్నారు. ప్రతి ఇంటి నుండి ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంతి చంద్రబాబు మహిళలకు కల్పిస్తున్న అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో షేక్ రజాక్, కామినేని జనార్దన్, తాటి నాగేశ్వరరావు జంపని శ్రీను, కమ్మ శి వనాగేశ్వరరావు, పోపూరి శ్రీనివాసరావు, తొండెపు ఆదినారాయణ, గొట్టిపాటి వెంకట్రావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, కన్నెగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షుడిగా మురళీమోహన్‌దాస్

ఏకగ్రీవంగా మండల కమిటీ ఎన్నిక







మురళీమోహన్‌దాస్, శ్రీనివాసరావు, రాజశేఖర్‌బాబు

అద్దంకి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షుడిగా చినకొత్తపల్లికి చెందిన మానం మురళీమోహన్‌దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా కుంకుపాడుకు చెందిన గాలం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా చక్రాయపాలేనికి చెందిన గోగులమూడి రాజశేఖరబాబు, కోశాధికారిగా గుడిపాటి శ్రీనివాసరావు(కొంగపాడు), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వడ్లమూడి జానకిరామయ్య (నాగులపాడు), తోట గోపి (కలవకూరు), తన్నీరు కాశీ శ్రీను (ధర్మవరం), కార్యదర్శులుగా చందలూరి రామాంజనేయులు (కొటికలపూడి), జినుగు కోటిరెడ్డి (శంఖవరప్పాడు), మురికిపూడి మరియదాసు (వెంపరాల)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన నేతలు మాట్లాడుతూ పార్టీకి, ప్రభుత్వానికి వారిధిగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం, పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు టీడీపీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

## దేవదాయశాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

రీజనల్ జాయింట్ కమిషనర్ సూర్యచంద్రశేఖర్ ఆజాద్



సమీక్ష నిర్వహిస్తున్న సూర్యచంద్రశేఖర ఆజాద్

అద్దంకి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): దేవాదాయశాఖకు చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని, దేవాదాయశాఖ తిరుపతి రీజియన్ జాయింట్ కమిషనర్ సూర్యచంద్రశేఖర ఆజాద్ అన్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాలలోని దేవాలయాల అధికారుల సమీక్ష సమావేశం ఆదివారం శింగరకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌జేసీ ఆజాద్ మాట్లాడుతూ దేవదాయ శాఖ కు చెంది రెవెన్యూ రికార్డులలో నమోదు కాని భూములను వెంటనే నమోదు చేయించాలన్నారు. దేవాలయాలు, సంస్థల ప్రాపర్టీ రిజిష్టర్‌లు తయారు చేయడంపై సూచనలు చేశారు. మండలాల వారీగా దేవాలయాల భూములపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సమావేశంలో గుంటూరు డిప్యూటీ కమిషనర్ కెబి శ్రీనివాసరావు, బాపట్ల, ప్రకాశం జిల్లాల దేవాదాయశాఖ అధికారులు పానకాలరావు, సూర్యప్రకాష్, శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ తిమ్మానాయుడు, రెండు జిల్లాలలోని దేవాల యాల అధికారులు, మేనేజర్లు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకొనేలా పద్మజ రచనలు



పద్మజ దంపతులను సన్మానిస్తున్న మురళీ సుధాకరరావు

అద్దంకి, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): కుందుర్తి స్వరాజ్యపద్మజ రచించిన 'పంకజం పదనిసలు' అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటాయని ప్రముఖ కవయిత్రి వసుధారాణి అన్నారు. అద్దంకి పట్టణంలోని కమటేశ్వరాలయంలో ఆదివారం జరిగిన సృజన సాహిత్య సమావేశంలో కుందుర్తి స్వరాజ్య పద్మజ, రామకృష్ణ దంపతులను ఘనంగా సత్కరించారు. పద్మజ రచించిన పలు కవితలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు చుండూరి మురళీసుధాకరరావు, రాఘవరెడ్డి, కొల్లా భువనేశ్వరి, డీపీఎం సత్యనారాయణ, అనిల్‌కుమార్‌సూరి, అన్నమనేని వెంకట్రావు నారాయణం బాలసుబ్రహ్మణ్యం, గాడేపల్లి దివాకర్‌దత్, సృజన అధ్యక్ష, కార్యదర్శులు సంకా బాబు, మలాది శ్రీనివాస రావు, షేక్ మహ్మద్‌రఫీ, ఇలపావులూరి శేషతల్పసాయి, లక్కరాజు శ్రీనివాసరావు, అద్దంకి లేవిప్రసాద్, జ్యోతి చంద్రమౌళి, చెన్నుపాటి రామాంజనేయులు, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, నిమ్మరాజు నాగేశ్వరరావు, మారుతీరావు, గార్లపాటి రామకృష్ణారావు, మన్నం త్రిమూర్తులు, షేక్ మస్తాన్, మారం కోటేశ్వరరావు, సీతారామ శాస్త్రి, గోవాడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## లక్ష్యాలపై ప్రతిఒక్కరూ దృష్టిసారించాలి

- హోరిజోన్ పాఠశాల కార్యదర్శి రవికుమార్



హోరిజోన్ స్కూల్ విద్యార్థులు

వేటపాలెం (చీరాల), అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థి దశ నుంచే లక్ష్యాలపై దృష్టిసారిస్తే జీవనగమనం సజావుగా సాగుతుందని, వేటపాలెం హోరిజోన్ పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.పి.రవి కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో హోరిజోన్ విద్యార్థులు సత్తా చాటి ప్రథమస్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈక్రమంలో ఆదివారం స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎల్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

అద్దంకి, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): అద్దంకి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్కిడ్స్ స్కూల్‌లో హైదరాబాద్ ఆసియన్ వాస్కలర్ వైద్యశాల సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పాకనాటి మధుసూధన్‌రెడ్డి, మద్ది శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరెడ్డి, సుంకర శ్రీదేవి, పేరం సుధాకరరెడ్డి, గోనుగుంట శ్రీనివాసరావు, కిరణ్‌బాబు, లక్ష్మీనారాయణ, నరశింహారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నీటికుంటలో మృతదేహం లభ్యం

పర్చూరు, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు మండలం చెన్నుంబొట్ల ఆగ్రహారం సమీపంలోని కూడలిలో ఉన్న నీటికుంటలో ఆదివారం గుర్తుతెలియని మృతదేహాన్ని సమీప గ్రామవాసులు గుర్తించి పోలీసులుకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఎస్సై జీవీ.చౌదరి, ఎస్సై సురేష్‌రెడ్డి తమ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీయించారు. పర్చూరు మండలానికి చెందిన ఓ వ్యక్తిగా పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందాడా..? మరే ఇతర కారణాలు అనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

### అత్యవసరమైతేనే బయటకు రండి



మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రభాకరరావు

చినగంజాం, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) : మొంథా తుఫాన్ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని మండల ప్రత్యేకాధికారి ప్రశాంత్, తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు అన్నారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులతో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 29వ తేదీ వరకు అధికారులకు కేటాయించిన విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ధనలక్ష్మి, పంచాయతీరాజ్ ఏ.ఈ డి.దాసు, ఏపీఎం గద్దె పెదసుబ్బారావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

### భార్యపై భర్త కత్తితో దాడి

పంగులూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి) :భార్యపై భర్త కత్తితో దాడిచేసిన ఘటన ఆదివారం పంగులూరులో చోటుచేసుకొంది. అందిన సమాచారం మేరకు పంగులూరుకు చెందిన దేవరకొండ రామాంజనేయులు మద్యం సేవించి భార్యతో తరచూ గొడవపడుతుంటాడు. ఆదివారం మద్యం సేవించిన రామాంజ.నేయులు భార్య కృష్ణవేణితో గొడవపడ్డాడు. ఆమెపై కత్తితో దాడిచేసి గాయపరిచాడు. స్థానికులు 108కి సమాచారం ఇవ్వడంతో గాయపడిన కృష్ణవేణిని చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.